క్లుప్తంగా

బహుజనులంటే సీఎం కేసీఆర్‌కు చిన్నచూపు



మహబూబాబాద్ అర్బన్: బహుజనులంటే సీఎం కేసీఆర్‌కు చిన్నచూపు, వివక్ష అని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ అన్నారు. బీఎస్పీ అసెంబ్లీ యూనిట్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణించగా ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించకుండా వివక్ష చూపారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, అసెంబ్లీ అధ్యక్షుడు తోకల నాగరాజు, ఉబ్బపెల్లి శ్రవణ్, బొడ్డుపెల్లి వీరస్వామి, శ్రీకాంత్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సమావేశాన్ని అడ్డుకున్న బీఆర్‌ఎస్ నేతలు

కేసముద్రం: బీజేపీ భరోసా యాత్రలో భాగంగా బుధవారం రాత్రి ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని బీఆర్‌ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తంగా మారింది. రైతువేదిక భవనానికి బీజేపీ ఫ్లెక్సీలు కట్టి సమావేశాన్ని నిర్వహించడం సరికాదని బీఆర్‌ఎస్ నేత విజయ్‌యాదవ్ తోపాటు మరికొందరు నాయకులు బీజేపీ శ్రేణులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమనిగింది.

ఉత్తమ ఫొటోగ్రఫీ అవార్డు అందజేత

కురవి: మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ ఎరబోయిన శంకర్ ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డును ఆన్‌లైన్ ద్వారా బుధవారం అందుకున్నారు. ఈనెల 19న నిర్వహించిన ఫొటోగ్రఫీ సొసైటీ ఆఫ్ అమెరికా 54వ హౌరా కలర్ సెలూన్ 2023 ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్ పోటీలకు శంకర్ తీసిన చిత్రాన్ని పంపించారు. వివిధ దేశాల నుంచి 463 మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొనగా శంకర్ తీసిన చిత్రానికి బ్లాక్ అండ్ వైట్ విభాగంలో ప్రథమ బహుమతి వచ్చింది. ఈ మేరకు జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు అభినందించారు.

టోల్‌ప్లాజాలో ఉద్యోగి మృతి



మృతదేహాన్ని తరలిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల టోల్‌ప్లాజాలో ఐటీ ఇంజనీర్ ప్రాజెక్టు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన జలగం ప్రసాదరావు (41) మంగళవారం అస్వస్థతకు గురై మృతిచెందాడు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలోని మార్చురీ వద్ద మృతుడి కుటుంబ సభ్యులను సీఐటీయూ నాయకులు పరామర్శించి ఓదార్చారు. టోల్‌ప్లాజా యజయాన్యం రూ.25 లక్షల పరిహారం, మృతుడి భార్యకు ఉద్యోగం ఇవ్వాలని ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న సీఐ సంతోష్ ఆందోళన వద్దకు చేరుకొని టోల్‌ప్లాజా యజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి భరోసా ఇచ్చారు.

కరాటే క్లాసులు ప్రారంభం



శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం బాలికలకు కరాటే క్లాసులు ప్రారంభించారు. కేజీబీవీ జెండర్ అండ్ ఈక్విటీ రాణిలక్ష్మిబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్–సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం ఫర్ గర్ల్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కరాటే క్లాసులను ప్రారంభించారు. కరాటే ట్రైనర్ జి.ఈరు ఆధ్వర్యంలో 31 మంది బాలికలకు క్లాసులు ప్రారంభించారు. హెచ్‌ఎం ధరావత్ వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం

కురవి: సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆర్మీ ర్యాలీలో కురవి శిక్షణ కేంద్రం నుంచి పాల్గొన్న ఎనిమిది మంది విద్యార్థులు ఇండియన్ ఆర్మీలోని అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. మంగళవారం సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఎంపికైన వారిని సన్మానించినట్లు కోచ్ కర్నం సింధూవర్మ బుధవారం తెలిపారు.



తొర్రూరు: నినాదాలు చేస్తున్న నాయకులు



నెల్లికుదురులో..



బయ్యారంలో..

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- ప్రజాపంథా జిల్లా నాయకుడు పూనెం ప్రభాకర్
- జిల్లా వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు

ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు అన్నారు. బుధవారం ప్రజాపంథ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. దేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ అణచివేత వివక్షత పోవాలంటే ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పోరాడాలని పిలుపునిచ్చారు.

–సాక్షి నెట్‌వర్క్



నెహ్రూసెంటర్: నినాదాలు చేస్తున్న నాయకులు



గంగారం : మాట్లాడుతున్న పూనెం ప్రభాకర్



పెద్దవంగరలో..



గూడూరులో ..

సేవ చేసి రుణం తీర్చుకుంటున్నా..

- ఎమ్మెల్యే రెడ్యానాయక్



క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

డోర్నకల్: సుదీర్ఘకాలంగా తనను ప్రజాప్రతినిధిగా గెలిపిస్తున్న నియోజకవర్గ ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటున్నానని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో బుధవారం గ్రంథాలయ భవనం, క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి, అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ రాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు నంజాల నాగమణి తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పాడిశెట్టి కమలారామనాథం, ఎంపీడీఓ అపర్ణ, తహసీల్దార్ స్వాతిబిందు, పీఆర్ డీఈ మహేష్, కామా సంజీవరావు, బండ్ల వెంకన్న, నాయకులు నంజాల మధు, సామినేని సతీష్, వాంకుడోత్ వీరన్న, రేపాకుల కృష్ణ, బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'చేతన' సేవలు అభినందనీయం

- ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ



కుట్టుమిషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

బయ్యారం: సమాజంలోని వెనుకబడిన వర్గాలు, దివ్యాంగులకు సేవలు చేసేందుకు ముందుకు వస్తున్న చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. బుధవారం మండలంలోని గంధంపల్లి–కొత్తపేట రైతువేదిక ఆవరణలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్లు, తోపుడుబండ్లు, పిండి మిల్లులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పుట్టిన గడ్డను మరవకుండా ఈ ప్రాంత ప్రజల కోసం సహాయ సహకారాలు అందిస్తున్న వెనిగండ్ల రవి–రేణుక దంపతుల సేవలు మరువలేవన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గణేష్, సర్పంచ్ మమత, ఫౌండేషన్ నిర్వాహకులు వెనిగళ్ల అనిల్, వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రమేశ్, చలపతిరావు, సీఐ బాలాజీ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత



మాట్లాడుతున్న రాంచందర్‌రావు

తొర్రూరు: కేసీఆర్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డు, శివాజీ నగర్, మండలంలోని హరిపిరాలలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస –కార్నర్ సమావేశం నిర్వహించారు. అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్యతో కలిసి రాంచందర్‌రావు మాట్లాడారు. సీఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పాకనాటి దామోదర్‌రెడ్డి, బొచ్చు సురేష్, రామ్మోహన్‌రెడ్డి, రంగు రాములు, కొలుపుల శంకర్, పూసాల శ్రీమాన్, రవిబాబు, కుమార్, పులేందర్‌లు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు ఖాయం

గూడూరు: రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో బుధవారం పార్టీ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ మల్లేషయాదవ్ అధ్యక్షతన జరిగిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, హరీష్, సురేష్, చుంచ బాలయ్య, జిల్లా నాయకులు మేరెడ్డి సురేందర్, చెల్పూరు వెంకన్న, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, బావుసింగ్, శ్రీను, సుమన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్: ప్రతిఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే వైద్యుడి సంప్రదించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డులో మున్సిపల్ కార్మికులకు, సిబ్బంది వైద్య శిబిరంతో పాటు కంటివెలుగు శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కొంత మంది కార్మికులకు స్వయంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ హెల్త్ క్యాంపులను కంటి వెలుగు శిబిరాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, మున్సిపల్ కమిషనర్ టి ప్రసన్నరాణి, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, కోఆప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ అంబరీష, ఎస్‌యూఓ వడ్డెబోయిన శ్రీనివాస్, రామకృష్ణ సానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

'భగీరథ' పనులు త్వరగా పూర్తి చేయాలి

మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం మిషన్ భగీరథ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.ప్రసన్నరాణి ఏఈ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

సిగ్నల్‌తండా ఘటనపై విచారణ

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధి సిగ్నల్‌తండాలో ఓ మహిళ మెడలో చెప్పులదండ వేసిన ఘటనపై బుధవారం విచారణ జరిపారు. డీడబ్ల్యూఓ నర్మద, సీడీపీఓ ఎల్లమ్మ, సఖీ బృందం సభ్యులు ఈ నెల 13న హత్య కేసులో అనుమానితురాలిగా భావించి మహిళ మెడలో చెప్పులదండా చేసిన ఘటనపై తండాలో విచారణ జరిపారు. అనంతరం సమీపంలోని చత్యతండా అంగన్‌వాడీ కేంద్రంలో డీడబ్ల్యూఓ తనిఖీ చేశారు. రికార్డులు అంగన్‌వాడీ కేంద్రంలో లేకపోవడం, కోడిగుడ్లు పంపిణీ చేయకపోవడంపై అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సెంటర్ భవనం అద్దెను ఎక్కువగా చూపడంపై అసహనం వ్యక్తం చేశారు. సూపర్‌వైజర్‌కు మెమో జారీ చేసి, అంగన్‌వాడీ కార్యకర్త పదిరోజుల వేతనాన్ని నిలిపివేస్తున్నట్లు డీడబ్ల్యూఓ నర్మద తెలిపారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మరిపెడ: కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట పవన్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మరిపెడలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బావుసింగ్, అనిల్ యాదవ్, మహేష్‌నాయక్, బుర్ర నవీన్, వీరన్న, రంజిత్, సతీష్, ప్రవీణ్, సాయిమధు, సతీష్, మంగిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కురవి: యూత్ కాంగ్రెస్ నాయకుడిపై బీఆర్‌ఎస్ గుండాలు దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కురవిలోని గుడి సెంటర్‌లో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా గొల్లపల్లి రజనీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, రాజేందర్‌కుమార్, బాలగాని శ్రీనివాస్, అవిరె మోహన్‌రావు, కొర్ని అనిల్, చిన్నం గణేష్, దువ్వ సైదులు, జనార్దన్‌రెడ్డి, బెడద విశ్వనాథం, కొత్తయాకన్న, కామిండ్ల వీరన్న, వాంకుడోత్ బాలాజీ, బోడ వెంకన్న, రాయల నరేష్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

మరిపెడ రూరల్: అంధత్వ రహిత సమాజ రూపకల్పనకు ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ అన్నారు. అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరోగ్య ప్రాథమిక ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన రెండో విడుత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం ఎంపీపీ అరుణ జెడ్పీటీసీ తేజావత్ శారదతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జినుక మణిఇద్దయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవకు పాటుపడాలి



కుట్టుమిషన్లు అందజేస్తున్న ప్రతినిధులు

కేసముద్రం: సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతుగా సమాజ సేవకు పాటుపడాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, ఎస్సై రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని అమీనాపురం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఎస్‌జీఎఫ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ఆలయంలో టీటీడీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, ఏట వెంకన్న, ప్రవీణ్, రవీందర్, వెంకన్న, శివకుమార్, చిర్రయా కాంతంగౌడ్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలి



వరిపంటను పరిశీలిస్తున్న నాయకులు

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల శివారులో గల వట్టివాగులోకి ఎస్సారెస్పీ జలాలను వెంటనే విడుదల చేయాలని అఖిలపక్ష నాయకులు గుగులోత్ దస్రూనాయక్, కంచ వెంకన్న, చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం వట్టివాగులో నీళ్ల లేక ఎండిపోతున్న వరిపంట పొలాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న వరి పంటలకు వట్టివాగులో నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో పలుమార్లు ఈ పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్సారెస్పీ జలాలను వట్టివాగులోకి విడుదల చేస్తే వందల ఎకరాల పంటలు ఎండిపోకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బాల యాకూబ్‌రెడ్డి, జాటోత్ బిచ్చానాయక్, తండా వెంకటేశ్వర్లు, నూకల వెంకటేశ్వర్లు, గంధసిరి వెంకన్న, వీరస్వామి, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

మరిపెడ రూరల్: మాయమాటలు నమ్మి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్‌నాయక్ సూచించారు.

గ్యాస్ సబ్‌సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎల్పీజీ గ్యాస్ సబ్ సెంటర్ కేంద్రాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ హరిప్రసాద్ తెలిపారు.

విరాళం అందజేత

గూడూరు: మండలంలోని పొనుగోడుకు చెందిన ముగ్గుల లక్ష్మయ్య, లసువమ్మ దంపతులు నిరుపేదలు. వారి కూతురు పెళ్లి ఖర్చుల నిమిత్తం రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు రూ.5 వేల ఆర్థికసాయం అందించారు.

ఆర్థికసాయం..

మరిపెడ: మరిపెడకు చెందిన డాక్టర్ చారి ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో మున్సిపాలిటీ పరిధిలోని మాకులతండాకు చెందిన పలువురు రూ.20వేల ఆర్థికసాయం అందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి శివారు ధూమ్యా తండాకు చెందిన ఆంగోత్ సీవీ నాయక్, కిరణ్‌లు మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యా మంగళవారం రాత్రి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నగూడూరు: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇన్‌చార్జ్ ఏఓ మనోహర్ బీఆర్‌ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డితో కలిసి బుధవారం గుండంరాజుపల్లిలో ఆవిష్కరించారు.

మండలంలో అభివృద్ధి శూన్యం

దంతాలపల్లి: మండలకేంద్రంలో అభివృద్ధి శూన్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

మహబూబాబాద్ రూరల్ : సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఇస్లావత్ తండా జీపీ పరిధిలోని బిచ్య తండాలో భోగ్ బండారో పూజా

సంక్షిప్త సమాచారం

వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు.

జయంతిని విజయవంతం చేయాలి

పెద్దవంగర: సంత్ సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య కోరారు. బుధవారం మండలంలోని బావోజి తండా, పడమటి తండాలల్లో గిరిజన నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలోని గాయత్రి కృషి విద్యాలయంలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల వేశధారణలో విద్యార్థులు హాజరై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ మోడెం రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వేల ప్రైవేటీకరణను నిలిపేయాలి

కేసముద్రం: రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్‌లో సంఘం ఆధ్వర్యంలో స్టేషన్ మాస్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్యే సహకారంతోనే రోడ్లకు మహర్దశ

దంతాలపల్లి: ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాల్లోని సీసీ రోడ్లకు మహర్దశ వచ్చిందని దంతాలపల్లి మండల ఎంపీపీ ఓలాద్రి ఉమా మల్లారెడ్డి అన్నారు.

సదరం క్యాంపులో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరిగిన సదరం క్యాంపులో మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొని దివ్యాంగులకు సేవలు అందించినట్లు జీడీసీ ప్రిన్సిపాల్ డి.రాజు బుధవారం తెలిపారు.

ముగిసిన క్రీడా పోటీలు

దోర్నకల్: మండలంలోని అమ్మపాలెం గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. స్థానిక రైతువేదిక భవనంలో విజేతలకు బహుమతులు అందజేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని నేరడ శివారు చీమ్లా తండా జీపీలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

గార్ల: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపీపీ మూడు శివాజీచౌహాన్ అన్నారు. బుధవారం మండలంలోని పినిరెడ్డిగూడెం పంచాయతీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.

పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్: ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఏ) తెలంగాణ రాష్ట్ర మొదటి మహాసభ పోస్టర్లను బుధవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆవిష్కరించారు.

టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్యప్రకాశ్ అన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

గార్ల: గార్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గిన్నారపు మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో మండలంలో గడ్డివాములు, ప్రమాదవశాత్తు ఇళ్లు కాలిపోతున్నాయని, మహబూబాబాద్ అగ్నిమాపక కేంద్రం నుంచి వాహనం వచ్చే లోపే తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.

న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి

మరిపెడ రూరల్: పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రి కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గొల్లపల్లి రాణి అన్నారు. మరిపెడ మండలం నీలికుర్తి సెక్టార్‌లోని మున్యానాయక్ తండా అంగన్‌వాడీ న్యూట్రీ కిచెన్ గార్డెన్‌ను బుధవారం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ పాఠశాలల్లో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు తాజా కూరగాయలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గంధసిరి కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'ఏకశిల ఏంజెల్స్' దాతృత్వం



మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ ఏకశిల ఏంజెల్స్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని దైవకృప వెల్ఫేర్ సొసైటీకి రూ.5వేల విలువైన పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు విరాళంగా అందజేశారు. అలాగే కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థి అగస్త్యవీరకు రూ.25వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న కిషోర్ అనే విద్యార్థికి రూ.5వేలు, దేవాంశ్ అనే విద్యార్థికి రూ.15వేలు, రోడ్డు ప్రమాదానికి గురైన నరేష్‌కు రూ.5వేలు పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌లు మయూరి, ఐస్లీన్, సర్వేశ్వర్, మినీమోల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.